తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
24 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 187
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## మాజీ ప్రధాని పీవీకి సీఎం ఘన నివాళులు

**సీఎం నివాసంలో పీవీ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.**

హైదరాబాద్‌తరంగాలు

భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘన నివాళులర్పించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సోమవారం పీవీ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దేశానికి పీవీ చేసిన సేవలను సీఎం గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తదితరులు

-మిగతా 3 లో

# బ్యాంకర్లు సహకరించాలి

- వ్యవసాయ రుణాల పంపిణీలో వేగం పెంచండి
- పారిశ్రామిక రుణ లక్ష్యాలను అధిగమించండి
- సంక్షేమ రంగాలకు నిధులిస్తాం
- రాబోయే రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణ
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క






హైదరాబాద్‌తరంగాలు

రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు. వ్యవసాయ రుణాల పంపిణీలో బ్యాంకులు వేగం పెంచాలని సూచించారు. 2024 ఖరీఫ్ సీజన్లో రూ.54,480 కోట్ల రుణాలు లక్ష్యం కాగా రూ.44,438 కోట్లు (81.57 శాతం) విడుదల చేశారని తెలిపారు. రబీ రుణాల పంపిణీకి నెలరోజుల

-మిగతా 3 లో



## 30న మంత్రివర్గ సమావేశం

- రైతు భరోసా విధి విధానాలపై చర్చ
- సంక్షేమ, అభివృద్ధి పథకాల నిధుల సమీకరణపై కసరత్తు

హైదరాబాద్‌తరంగాలు

డిసెంబరు 30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం సర్క్యులర్ జారీ చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ

-మిగతా 3 లో



## అల్లు అర్జున్‌కు నోటీసులు

- నేడు చిక్కడపల్లి పీఎస్‌కు రావాలని ఆదేశం

హైదరాబాద్

సినీనటుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. డిసెంబరు 4న 'పుష్ప 2'

-మిగతా 3 లో

మిషన్ భగీరథ
ఇంటింటికి తాగునీరు, ఇల్లాలి కష్టాలు తీరు

## భగీరథకు టోల్ ఫ్రీ

**తాగునీటి సమస్యలపై 1800-599-4007 నెంబరుకు కాల్ చేయండి**

**తొలిరోజు తొమ్మిది ఫిర్యాదులు**

తరంగాలు-హైదరాబాద్

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి సర్కారు ముందడుగేసింది. వేసవికి మూడు నెలల ముందుగా స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా

-మిగతా 3 లో

# సీఎం రేవంత్‌ను.. ప్రశ్నిస్తే పగబడుతుండు..!



- అసెంబ్లీలో అడిగితే అదరగొడుతుండు
- ముఖ్యమంత్రి గన్‌మెన్ లేకుండా మెదక్ జిల్లాలో తిరగగలరా
- కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి దారుణం
- ముఖ్యమంత్రి అంటే కొంచెం ఇజ్జత్, సిగ్గు ఉండాలి
- రైతు బోనస్ రావాలంటే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి
- మెదక్ విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు

మెదక్‌తరంగాలు

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశ్నిస్తే పగబడుతున్నాడని, అసెంబ్లీలో మైక్ ఇవ్వకుండా అదరగొడుతున్నట్టు మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలతో కలిసి సోమవారం మెదక్‌లోని క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఒక్క

-మిగతా 3 లో




## అమిత్ షా రాజీనామా చేయాలి

-అంబేద్కర్‌పై వ్యాఖ్యలతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల గుండెల్లో గాయం

- దీపాదాస్ మున్షి

హైదరాబాద్

బీజేపీ నాయకులు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని

-మిగతా 3 లో

## ప్రతీకార పాలనకు తెరలేపిన రేవంత్

- కాంగ్రెస్, బీజేపీ భాయీ భాయీ
- ప్రజల దృష్టి మళ్లించడానికే తెరమీదికి అల్లు అర్జున్ వ్యవహారం
- మీడియాతో చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్‌తరంగాలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రివేంజ్ సీఎంగా మారి రివర్స్ పాలిటిక్స్ నడుపు తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. ప్రతీకార రాజకీయాలే లక్ష్యంగా ప్రతిపక్షాలను అణగదొక్కడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో

-మిగతా 3 లో



# అసదుద్దీన్ ఒవైసీకి బరేలీ కోర్టు నోటీసులు



**హైదరాబాద్ తరంగాలు**

యూపీలోని బరేలీ కోర్టు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి నోటీసులు జారీ చేసింది. లోక్‌సభలో ఎంపీగా ప్రమాణస్వీకారం సందర్భంగా ఆయన జై పాలస్తీనా అని నినదించడాన్ని తప్పుబడుతూ న్యాయవాది వీరేంద్ర గుప్తా కోర్టును ఆశ్రయించారు. చట్టసభలో జై పాలస్తీనా అని నినదించి రాజ్యాంగ, న్యాయ సూత్రాలను ఒవైసీ ఉల్లంఘించారని పిటిషనర్ ఆరోపించారు. ఈ కేసులో జనవరి 7న తమ ముందు హాజరుకావాలని ఒవైసీని కోర్టు ఆదేశించింది.

# నోటీసుల్ని రద్దు చేయండి

**– బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు**
**– నేడు హైకోర్టులో విచారణ**



**హైదరాబాద్‌తరంగాలు**

జయశంకర్ భూపాలపల్లిలోని మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడానికి అక్రమాలే కారణమనే కేసులో కింది కోర్టు ఇచ్చిన నోటీసులను, కింది కోర్టులో కేసును కొట్టేయాలంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ వేశారు. జయశంకర్ భూపాలపల్లి మొదటి తరగతి జ్యుడిషయల్ మెజిస్ట్రేట్ కోర్టులో ఎన్ రాజలింగమూర్తి గతేడాది నవంబర్ ఏడున వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. ఈ మేరకు గత జనవరి 12న ఇచ్చిన ఉత్తర్వులను సమీక్ష చేయాలంటూ రాజలింగమూర్తి భూపాలపల్లిలోని సెషన్స్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో కేసీఆర్, హరీశ్‌రావుతోపాటు నాటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ హరిరామ్, చీఫ్ ఇంజినీర్ శ్రీధర్, మేఘా నిర్మాణ సంస్థ అధినేత కృష్ణారెడ్డి, ఎల్అండ్‌టీ సంస్థలకు గత జులై 10న నోటీసులు వెలువడ్డాయి. ఆ నోటీసులను కొట్టేయాలంటూ వాళ్లిద్దరూ సోమవారం హైకోర్టులో పిటిషన్ వేశారు. ప్రయివేట్ వ్యక్తి పిటిషన్ విచారణ జరిపే అధికార పరిధి సెషన్స్ జడ్జికి, ఈ మేరకు మెజిస్ట్రేట్ ఇచ్చిన తీర్పు ఉందనీ, దాన్ని సమీక్ష చేసే పరిధి సెషన్స్ కోర్టుకు లేదన్నారు. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం విచారిస్తుంది.

**మోహన్‌బాబుకు లభించని ఊరట**

విలేకరిపై దాడి కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ సినీనటుడు మోహన్‌బాబు వేసిన పిటిషన్‌ను సోమవారం జస్టిస్ లక్ష్మణ్ కొట్టేశారు. కేసులోని అభియోగాలు తీవ్రమైనందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమన్నారు. కేసు విచారణను ఎదుర్కొనాల్సిందేనని చెప్పారు. కింది కోర్టులో బెయిల్ పిటిషన్ వేసుకుంటామనీ, సత్వరమే ఆ పిటిషన్‌ను విచారించి ఉత్తర్వుల జారీకి ఆదేశాలు ఇవ్వాలని మోహన్‌బాబు లాయర్ కోరగా అందుకు న్యాయమూర్తి నిరాకరించారు. నిబంధనల ప్రకారం కింది కోర్టును ఆశ్రయించవచ్చనీ, అక్కడ విచారణ చేశాకే తగిన ఆదేశాలు ఉంటాయని చెప్పారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**వరంగల్ ప్రతినిధి,23డిసెంబర్, తరంగాలు**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని అల్లి తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోగవెల్లి గోవింద రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సోమవారం వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ నిమ్మాని శేఖర్ రావు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# గొప్ప పాలనాదక్షుడు, సంస్కరణల పితామహుడు పీవీ నరసింహారావు

**–కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్**



**తొర్రూరు, 23డిసెంబర్, తరంగాలు**

పీవీ నర్సింహారావు గొప్ప పాలనాదక్షుడు, సంస్కరణల పితామహుడని, ఆయన చూపిన మార్గాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తొర్రూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు.ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి,మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలను సోమవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం సోమ రాజశేఖర్ మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి,బహుబాషా కోవిదుడు ఆర్థశాస్త్రం,చరిత్ర,చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ 4 వ ముఖ్యమంత్రి గా విశేష సేవలందించిన తెలంగాణ ముద్దుబిడ్డ అని కొనియాడారు. ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972 లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచ్చారని, పీవీ హాయంలోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్థులకు గురుకుల విద్య ను ప్రారంబించారని,దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని గా పగ్గాలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి,పార్టికి కష్ట కాలంలో అండగా,అధిష్టానానికి విధేయుడిగా ఉన్నాడని, భాబ్రి మసీదు వివాదం 1991 ఆర్థిక మాంద్యం,మహారాష్ట్ర లో బారీ భూకంపం లాంటి సంఘటనల ను సమర్దవంతంగా ఎదుర్కొన్నన్న వ్యక్తి పివి నరసింహ రావు అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నర్కుటి గజానంద్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలీల్,కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి,ధరావత్ సోమన్న,గంజి ప్రసాద్ రెడ్డి,నల్లపు రాజు,దొంగరి శంకర్,కిషన్ యాదవ్,ముద్దసాని సురేష్, వెంకన్న యాదవ్, మహేష్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,వెలుగు మహేశ్వరి, మనోహర్,మధు, చిదిరాల రవి, కుమార్,వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**–వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు కట్టకు శాశ్వత మరమ్మత్తు పనులు చేపిస్తా**
**–వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**
**–పట్టణ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసిన రైతులు**



**వర్ధన్నపేట,23డిసెంబర్,తరంగాలు**

తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పని చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజును వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి తిమ్మాపురం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణానికి చెందిన రైతులు ఎమ్మెల్యే నాగరాజు ను కలిశారు. ఈ సందర్భంగా రైతులు కోనారెడ్డి చెరువు నుండి వచ్చే కొత్త కాలువను గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి నిర్లక్ష్యం చేయడం కారణంగా మరుగున పడిన కాలువ మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు.వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే సోదరుడు కేఆర్ మూర్తిని మర్యాద పూర్వకంగా కలిసి తమ పట్టణ అభివృద్ధికి సహకరించాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్,దుబ్బాక శివ కుమార్,రామగిరి శ్రీకాంత్,పెద్ద బోయిన కొమురయ్య,కందుగుల రాజు యాదవ్,చందు రవి యాదవ్,బక్కతట్ల అశోక్ యాదవ్,రాజబోయిన మధు యాదవ్,కందుగుల వెంకటేష్ యాదవ్,బక్కతట్ల రాజు యాదవ్, సింగరబోయిన బిక్షపతి యాదవ్,గుగులోతు రాములు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ, కార్పొరేట్ అనుకూల ప్రభుత్వంపై రైతుల ఆగ్రహం

**–రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎస్కేఎం లేఖ**
**– దేశవ్యాప్తంగా జాతీయ పాలసీ ఫ్రేమ్‌వర్క్ కాపీలు దహనం**



**న్యూఢిల్లీ తరంగాలు**

నిరంకుశ, కార్పొరేట్ అనుకూల ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా జాతీయ పాలసీ ఫ్రేమ్‌వర్క్ కాపీలను దహనం చేశారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) లేఖ రాసింది. వ్యవసాయ ప్రాథమిక మార్కెట్ కమిటీ (ఏపీఎంసీ)లను నిర్వీర్యం చేస్తూ మోడీ సర్కార్ దొడ్డిదారిన తీసుకొచ్చిన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఎస్కేఎం పిలుపులో భాగంగా దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఆందోళనలు, నిరసనలు జరిగాయి. ఫ్రేమ్‌వర్క్ కాపీలను రైతులు దహనం చేశారు. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, పుదుచ్చేరి, కేరళ, త్రిపుర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఆందోళన జరిగింది. హిమాచ ల్‌ప్రదేశ్‌లో మంచు కురుస్తున్న ప్పటికీ రైతులు తమ ఆందోళనను కొనసాగిం చారు. అలాగే వివిధ రాష్ట్రాల్లోనూ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆందోళన సాగించారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఆందోళలో ఏఐకేఎస్ నేతలు హన్నన్ మొల్లా, కృష్ణప్రసాద్‌తో పాటు పలువురు కేంద్ర నాయకులు పాల్గొన్నారు. రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని, నోయిడా–గ్రేటర్ నోయిడా జైలులో ఉన్న రైతులను విడుదల చేయాలని, జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని రద్దు చేయాలని, తక్షణమే సమన్వయం చేయాలని రాష్ట్రపతికి ఇచ్చిన మెమోరాండంలో రైతులు విజ్ఞప్తి చేశారు. వీటిపై చర్చించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాలు కోరాయి. అదే విధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జోక్యం చేసుకుని ప్రధానమంత్రి, హౌం మంత్రితో తక్షణమే చర్చలు జరపాలని కోరారు. రైతు నాయకుడికి ఏదైనా అవాంఛనీయ సంఘటన ఎదురైతే, దానికి పూర్తి బాధ్యత ప్రధాని నరేంద్ర మోడీ, హౌం మంత్రి అమిత్ షా, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీలదేనని రైతుల సంఘాలు హెచ్చరించాయి.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# బ్యాంకర్లు సహకరించాలి

(మొదటి తరువాయి)

సమయమున్నందున మరింత వేగం పెంచడం ద్వారా 100 శాతం లక్ష్యం సాధించాలని కోరారు. రాష్ట్రంలో బ్యాంకర్ల రీపేమెంట్ పెరిగిందనీ, అదే సందర్భంలో రుణాల మంజూరు తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సహజ ఆర్థిక సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ విధానం నుంచి బయటపడాలని బ్యాంకర్లకు సూచించారు. రెండు నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని గుర్తు చేశారు. టర్మ్ లోన్ల విషయంలో లక్ష్యానికి మించి పని చేయడం పట్ల బ్యాంకర్లను ఆయన అభినందించారు. అదే సందర్భంలో ఆయిల్ ఫామ్, తదితర రుణాల విషయంలో ఉదారంగా ఉండాలని కోరారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎమ్ఈ) పరిశ్రమల రుణ లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్పొరేట్ కంపెనీలకు పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వడం మూలంగా కొద్ది మంది చేతిలో ఆర్థిక వ్యవస్థ కేంద్రీకృతమవుతుందనీ, ఫలితంగా ఆర్థిక అసమానతలు పెరుగుతాయని గుర్తు చేశారు. పెద్ద మొత్తంలో ఉపాధి, వస్తువులను ఉత్పత్తి చేస్తున్న ఎంఎస్ఎమ్ఈ రంగానికి విరివిగా రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. మహిళల ను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ. 20 వేల కోట్ల వడ్డీలేనీ రుణాలు అందించడం ద్వారా రాబోయే ఐదేండ్లలో కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ పథకానికి బ్యాంకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందనీ, గ్రీన్ పవర్ ఉత్పత్తికి బ్యాంకర్లు పెట్టుబడులు సమకూర్చాలని కోరారు. విస్తృతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాబోయే రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణను చూస్తారని అన్నారు. మూసీ పునర్జీవం ప్రాజెక్ట్, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దన్నుగా ఉండే ఫార్మా కంపెనీల నిర్మాణం పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయనీ, త్వరలో టెండర్లు పిలవబోతున్నట్టు తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా రైతులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంక్షేమ పథకాల రూపంలో వేల కోట్లు విడుదల చేస్తున్నామని అన్నారు. ఆయా సబ్సిడీ పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ల రూపంలో పెద్ద సంఖ్యలో రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు.

# సీఎం రేవంత్‌ను.. ప్రశ్నిస్తే పగబడుతుండు..!

(మొదటి తరువాయి)

గ్యారంటీని అమలు చేయలేదని విమర్శించారు. రుణమాఫీపై అంతా అయిపోయిందనుకుంటున్న ముఖ్యమంత్రి గన్‌మెన్ లేకుండా మెదక్ జిల్లాలో తిరగగలరా అని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి అంటే కొంచెం ఇజ్జత్, సిగ్గు ఉండాలని, కానీ రేవంత్ రెడ్డికి అవి ఏమీ లేవని అన్నారు. వందేండ్ల చరిత్ర కలిగిన మెదక్ చర్చికి పోయి ఒట్టు వేసి చెప్పాడని ఎద్దేవా చేశారు. రుణమాఫీపై బ్యాంకర్ల మీటింగ్‌లో రూ.49 వేల కోట్లు అని చెప్పి బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు ఇచ్చిండన్నారు. పొద్దున దినపత్రికల్లో రైతుల



ఆత్మహత్యలు చూస్తుంటే మనసంతా కలిచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. చివరి గింజ వరకు కొంటామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారని, కానీ 18 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొన్నారని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతు బోనస్ రావాలంటే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భగీరథకు టోల్ ఫ్రీ

(మొదటి తరువాయి)

పరిష్కరించే ప్రయత్నం చేస్తున్న పంచాయతీరాజ్ శాఖ, తాజాగా టోల్‌ఫ్రీ నెంబరును కేటాయించింది. పల్లెల్లో తాగునీటి ఇబ్బందులు ఉంటే 1800-599-4007 నెంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించింది. ఇందుకుగాను ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఎస్ఈ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యుల బృందాన్ని పర్యవేక్షణ కోసం నియమించింది. సోమవారం నుంచే ఈ టోల్ ఫ్రీ నెంబరు అమల్లోకి వచ్చింది. తొలి రోజు ఆయా జిల్లాల నుంచి తొమ్మిది ఫిర్యాదులు అందాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులు, సమస్యలపై ఎప్పటికప్పుడు సర్కారు దృష్టికి తీసుకుపోయే అవకాశం కలిగింది. 24గంటల పాటు కాల్ సెంటర్ పనిచేయనుంది. పగటిపూట వచ్చే ఫోన్ కాల్స్‌ను భగీరథ కార్యాలయం సిబ్బంది అటెండ్ చేసి వివరాలు నమోదు చేసుకుంటారు. రాత్రి వచ్చే కాల్స్ రికార్డు అవుతాయి. ప్రతిరోజూ వచ్చే ఫిర్యాదులను మిషన్ భగీరథ ఇంజినీర్ ఇన్ చీఫ్ కపాకర్‌రెడ్డి సమీక్షించి 24 గంటల్లో సమస్య పరిష్కారమ య్యేలా చర్యలు తీసుకుం టారు. టోల్ ఫ్రీ ద్వారా అందే ఫిర్యాదులను క్షేత్ర స్థాయికి చేరవేసి పరిష్కారానికి అవసరమైన సలహాలు, సూచనలు చేస్తారు. అంతేగాక రాష్ట్ర కార్యాలయం సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉంటారు. పంచాయతీరాజ్, మిషన్ భగీరథ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సైతం పలుమార్లు సమీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరమే టోల్‌ఫ్రీ ఆలోచ న చేసినట్టు మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపా యి. మిషన్ భగీరథ నీటిపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టను న్నారు. నీటి సరఫరాలో లీకేజీలు, ఆటంకాలను అరికట్టే లక్ష్యంగా టోల్‌ఫ్రీని ఏర్పాటు చేశారు. ఫిర్యాదుల స్వభావం ఆధారంగా కీలక నిర్ణయా లు తీసుకునే అవకాశం కనిపిస్తున్నది. తాగునీటి సరఫరా సజావుగా సాగేలా చూసేందుకు గ్రామాల్లో మంచినీటి సహాయకుల నియామకం చేయనున్నారు. ఎలాంటి ఇబ్బందులున్నా తక్షణం రంగంలోకి దిగి మరమ్మతులు చేసేలా సహాయకులకు పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వనున్నారు. మిషన్ భగీరథ సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటి సరఫరా చేసేందుకు సైతం ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. 64,218 చేతి పంపులు, 45,882 సింగల్ ఫేజ్ మోటార్లు, 32,517 పైపులకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవడానికి మిషన్ భగీరథ శాఖ కృషి చేస్తున్నది. తాజాగా మిషన్ భగీరథలో కాల్‌సెంటర్ ఏర్పాటుతో గ్రామీణ నీటిసరఫరా సమస్యలకు చెక్ పడే అవకాశాలు ఉన్నాయి.

# ప్రతీకార పాలనకు తెరలేపిన రేవంత్

(మొదటి తరువాయి)

ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ నడిపిస్తున్నదని విమర్శించారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదైందనీ, ఆ మరునాడే ఈడీ కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. ప్రాంతీయ పార్టీలను కనుమరుగు చేయాలన్నది కాంగ్రెస్, బీజేపీల లక్ష్యమని తెలిపారు. దేశంలో బలమైన ప్రాంతీయ పార్టీకి నాయకునిగా ఉన్న కేసీఆర్ వంటి నేతలను దెబ్బకొట్టేందుకు రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలు, సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే అల్లు అర్జున్ వ్యవహారాన్ని ప్రభుత్వం తెరమీదికి తీసుకొచ్చిందని అన్నారు. రాష్ట్రంలో 10 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తోందని ఆరోపించారు. మెఘా కృష్టారెడ్డి వంటి వారి కంపెనీలకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్, పేదల సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు మాత్రం నిధులు విడుదల చేయక పోవడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గురుకులాల్లో విషాహారం తిని మరణించిన 57 మంది పిల్లల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున



నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాకపోవడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భూభారతితో భూభద్రత ఉండబోదనీ, ఈ చట్టాన్ని తెచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నాశనం చేస్తున్నదని విమర్శించారు. ధరణిపై విషప్రచారం చేశారనీ, ప్రజలు తిరిగి ఆ వ్యవస్థనే కావాలని ఉద్యమించే పరిస్థితి వస్తుందని తెలిపారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దాన్ని అడ్డుకునేందుకు గ్రామ గ్రామానా ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని పునరుద్ఘాటించారు. తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ పార్టీ వేరు వేరు కాదనీ, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు కలిసే పని చేస్తాయని స్పష్టం చేశారు.

# మాజీ ప్రధాని పీవీకి సీఎం ఘన నివాళులు

(మొదటి తరువాయి)

పీవీ నరసింహారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.
కాగా వరంగల్ జిల్లాకు చెందిన పీవీ ఈ దేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా సేవలు అందించారు. ఆయన కేంద్ర ఆర్థిక మంత్రిగా పని చేసిన సమయంలో ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడారని తెలిపారు.

**భూసంస్కరణలకు ఆద్యుడు : మల్లు భట్టి విక్రమార్క**

మాజీ ప్రధానమంత్రి పీ.వీ.నర్సింహారావు భూసంస్కరణలకు ఆద్యులని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. పీవీ వర్థంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ భూ సంస్కరణలు దేశచరిత్రలో ఒక విప్లవాత్మక చర్య అని అభివర్ణించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడేలా చేసిన ఘనత పీవీదేనని తెలిపారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా పీవీ పాలన నేటికి ఆదర్శమన్నారు. పీవీ తెలంగాణలో జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు.

**పీవీ కాంగ్రెస్ పార్టీ ఆస్తి : మహేశ్ కుమార్ గౌడ్**

భారత రత్న, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు కాంగ్రెస్ పార్టీ ఆస్తి అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పీవి నరసింహరావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయన సోమవారం పీవీ జ్ఞానభూమి వద్ద పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల పితామహుడు , అపర చాణక్యుడు, బహుభాషా వేత్త, గొప్ప సంస్కరణశీలి, మేధావి పీవీ నరసింహారావు చరిత్రను దేశం ఎన్నటికీ మర్చిపోద న్నారు.దివాలా అంచున ఉన్న ఆర్థిక వ్యవస్థను కాపాడిన గొప్ప ఆర్థిక వేత్త పీవీ అని చెప్పారు

# 30న మంత్రివర్గ సమావేశం

(మొదటి తరువాయి)

విధివిధానాలపై చర్చించే అవకాశముంది. భూమిలేని పేదలకు నగదు బదిలీ, యాదగిరిగుట్ట ఆలయ బోర్డు అంశాలు కూడా చర్చకు వచ్చే అవకా శముంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ భేటీలో పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రైతుభరోసా విధి విధానాలతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు, అవినీతి ఆరోపణలపై కొనసాగుతోన్న విచారణలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

# అల్లు అర్జున్‌కు నోటీసులు

(మొదటి తరువాయి)

ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. అయితే ఈ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు 18 మందిపై కేసు నమోదు చేశారు. అందులో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న ఆయనను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన పోలీసులు.. తొక్కిసలాట ఘటనపై మరింత లోతుగా విచారించే అవకాశముంది..

# అమిత్ షా రాజీనామా చేయాలి




(మొదటి తరువాయి)

గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితర నాయకులతో కలిసి ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆ వ్యాఖ్యలతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల గుండెల్లో గాయమైందన్నారు. ఇది కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల విషయం కాదనీ, ఆ వర్గాలు అంబేద్కర్‌ను దేవుడిగా భావిస్తున్నాయని చెప్పారు. తక్షణం అమిత్ షా రాజీనామా చేసి ప్రజలను క్షమాపణ కోరాలన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా 'అంబేద్కర్ సమ్మాన్ సప్తాహ" నిర్వహిస్తున్నాం. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లో, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి, అమిత్ షాని బర్తరఫ్ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్లను కలుస్తామని చెప్పారు.
బీజేపీ రాజ్యాంగాన్ని తొలగించాలనుకుంటున్నదని అమిత్ షా వ్యాఖ్యలతో మరోసారి బట్టబయలైందని విమర్శించారు. అవినీతిపై చర్చించమంటే దారి మళ్లించేలా ఇలాంటి అంశాలు మాట్లాడుతున్నారని తెలిపారు. దేశమంతటా తల మీద మానవ వ్యర్థాలు మోసే విధానం పోవాలని కోరుతుంటే 2010లో సామాజిక్ సంరస్థ పుస్తకంలో ఆ విధానం కొనసాగాలని పీఎం నరేంద్రమోడీ రాశారని ఆరోపించారు. అందులో ఎస్సీలను మానసిక వికలాంగులుగా అభివర్ణించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక సమానతను కోరిన అంబేద్కర్‌ను క్రాంతికిరణ్ కాదంటూ పేర్కొన్నారని తెలిపారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై తాము నిలదీస్తే అదంతా రాజకీయమంటూ తప్పించుకున్నారని రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనలను గుర్తుచేశారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు అత్యున్నత వ్యవస్థ అని తెలిపారు. రాహుల్ గాంధీ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా హత్యాయత్నం కేసు నమోదు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీడబ్ల్యూసీ సభ్యులు కొప్పుల రాజు మాట్లాడుతూ దేశ పౌరులు అంబేద్కర్‌ను దేవునిగా చూస్తుంటే ఆ దేవునిపై అమిత్ షా ద్వేషంతో మాట్లాడారని విమర్శించారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిదంటూ ప్రధాని మోడీ చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. అంబేద్కర్‌ను డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మెన్‌గా ఎన్నుకున్నది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన రాజ్యాంగ సవరణలు పేద ప్రజలకు ఉపయోగపడ్డాయని తెలిపారు

# ఖమ్మం విద్యుత్ శాఖలో సెమీ క్రిస్మస్ వేడుకలు.



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
విద్యుత్ విశ్రాంత భవనము లో ఖమ్మం రూరల్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్.నాగేశ్వరరావు అధ్యక్షతన విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ఈ సురేంద్ర ముఖ్య అతిథిగా హాజరు అయి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి , అందరూ శాంతి సమాధానాలతో కలిసి జీవనం సాగించాలని తెలియపరిచినారు.అనంతరము కేకు కట్ చేసి వచ్చిన వారందరికీ పంచడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఖమ్మం , డి.ఈ. టెక్నికల్ వి సిహెచ్ బాబు రావు , డివిజనల్ ఇంజనీర్ రామారావు,విజిలెన్స్ డి ఇ వెంకటేశ్వర్లు,కన్స్ట్రక్షన్ డిఇ హీరాలాల్,రాములు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఏడి రామకృష్ణ.కోక్య నాయక్,పురుషోత్తం లు,అకౌంట్స్ స్టాఫ్,కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా క్రిస్మస్ గీతాలను ఆలపించారు .ఈ కార్యక్రమాన్ని కే. రామారావు ,ఎస్ .రామ రావు ,తవుర్య ,ఎంప్రసాద్ లు సమన్వయ పరిచారు.

## నేడు పెదవీడు లో రక్తదాన శిభిరం

**మఠంపల్లి, డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో మంగళవారం రక్తదాన శిభిరం నిర్వహించనున్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తలసేమియా పిల్లలకు రక్తం అందించేందుకు ఈయొక్క శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు రక్తదానం చేయధలసిన వారు ఉదయం 9గంటలకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**పాలేరు ఆర్సీ.23డిసెంబర్ (తరంగాలు).**
సోమవారం ఖమ్మం రూరల్ మండలం,అరెకోడు గ్రమస్తురాలు కీర్తిశేషులు శ్రీమతి అబ్బోజు.జయమ్మ ,దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.వారితో పాటు ఖమ్మం రూరల్ మండల నాయకులు మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రసాద్, బాబు,ఉపేందర్,రమేష్,శేష్ రెడ్డి,కిక్కు.రాజు,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు నాగమణి,గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు..

## ఎస్సై పి బాబును సన్మానించిన...

కుక్కల వెంకన్న




**మఠంపల్లి, తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల నూతన ఎస్సైగా పి. బాబు ఇటీవల బాధ్యతలు తీసుకున్నారు. సూర్యాపేట జిల్లాయన్ ఎస్ యు ఐ నాయకులు కుక్కల వెంకన్న ఆధ్వర్యంలో ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వాగత్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రత పరిరక్షణకు అందరూ సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాలోతు ప్రేమ్ కుమార్ నాయక్ మాజీ సర్పంచ్ మాలోతు సక్రు నాయక్ గారు బాణోతు తులసి నాయక్ ,రఘునాధపాలెం కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ రావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈశ్వర్ నాయక్ హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కుక్కల ప్రసన్న కుమార్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు సౌదాసౌత్ రవి నాయక్ పిల్లుట్ల సాయిబాబా గుగులోతు సంతోష్ నాయక్ , జైపాల్ నాయక్,పిల్లుట్ల సాయిబాబా,కుమ్మరికుంట్లగోపి నాయుడు,మాలోతు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6వ విద్య వైజ్ఞానిక మహాసభలు

**జఫర్గడ్డిసెంబర్ 23(తరంగాలు):**
ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం,ఉపాధ్యాయుల సంక్షేమం కోసం,విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కట్టుబడి పని చేస్తుందని టీఎస్ యూటీఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ అన్నారు.జఫర్ గఢ్ మండలం లోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 6వ మహాసభల గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అర్థ శతాబ్దం పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకుంటోందని,అలాగే తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర మహాసభలు నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28,29,30 తేదీలలో అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు జరుగనున్నాయని తెలిపారు. మహాసభలు మూడు రోజుల పాటు ఈ సభలకు రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,దేశం లోని ప్రతిష్టాత్మక వక్తలు హాజరు కానున్నారని చెప్పారు. మొదటి రోజు వేలాది మంది




ఉపాధ్యాయులతో నల్గొండ పట్టణ పుర వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, రెండో రోజు ప్రతినిధుల సభ,వివిధ వక్తల ఆలోచనాత్మక ప్రసంగాలు ఉంటాయన్నారు.మూడో రోజు ప్రతినిధుల సభ చర్చలు అనంతరం 2024-2027 సంవత్సరాలకు గాను రాష్ట్ర కమిటీ ఎన్నికలు జరుగుతాయని వివరించారు. ఈ మహాసభలకు ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, ప్రభుత్వ విద్యారంగ శ్రేయోభిలాషులు,ప్రజా సంఘాలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జయప్రకాశ్ పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జఫర్ గఢ్ మండల శాఖ అధ్యక్షుడు భూక్యా వంశీకృష్ణ, ఉపాధ్యాయులు జితేందర్,కవిత,వనజాత,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్దా చంద్రన్న వర్గం లోకి చేరిక

**నెల్లికుదురు 23 డిసెంబర్ తరంగాలు.**
నెల్లికుదురు మండలం రామన్నగూడెం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ యతెంద్ర కుమార్ వర్గానికి రాజీనామా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్దా చంద్రన్న పార్టీ లో చేరికలు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ గత 55 సంవత్సరాలకు పైగా రివిజనిస్టు నయా రివిజనిస్టు విధానాలనితూర్పాలబట్టి,దున్నేవానికే భూమి కావాలని, గోదావరి లోయ ఏజెన్సీ ప్రాంతంలో దాదాపు 15 లక్షల ఎకరాల భూమిని సాధించి పెట్టిందని అన్నారు.
ఎందరో వీరులు దిరోదాతలు తమ అమూల్యమైన ప్రాణాలను, వెచ్చని నెత్తుటిని ధారపోసి ప్రజల కోసం భూమి పంచి పెట్టారని,ఈ సందర్భంగా అమరవీరులని గుర్తు గుర్తుచేసుకొని మాట్లాడుతూ.... గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలను నెత్తిపడుతూ దోపిడీ లేనటువంటి నూతన సమాజం కోసం పనిచేస్తున్నటువంటి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చేరడం శుభపరిణామని అన్నారు .దేశంలో జరుగుతున్నటువంటి దాడులు ఆర్థిక సంక్షోభం ముఖ్యంగా దేశం సామ్రాజ్యవాదుల చేతిలో పాలక ప్రభుత్వాలు పనిచేస్తూ దేశాన్ని తాకట్టు పెడుతూ దేశానికి అన్నం పెడుతున్న రైతాంగానికి గిట్టుబాటు ధర లేక నిరుద్యోగం, పేదరికం ఆకలి కేకలు వినిపిస్తూ ఉంటే,ఆదాని అంబానీకి మోడీ పాద




సేవ చేస్తూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. పని చేసేవారు ఒకరైతే, వారి శ్రమతో బ్రతికి, శ్రమను దోపిడీ చేసేవారు మరికొందరని, ఏలాంటి దోపిడీ రాపిడి లేనటువంటి నూతన సమాజం కోసం విప్లవ పార్టీ గా పనిచేస్తుందని, అందుకోసమే, ఎంతో మంది అమరవీరులు తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి ఉద్యమానికి ఊపిరిలు, ఊదారని, అట్లాంటి,కర్తవ్యాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తమ లక్ష్యంగా భావిస్తూ, పీడిత, తాడిత ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీలో చేరడం ఒక మంచి పరిణామని భావిస్తూ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రతిఘటన రాజకీయాలని ముందుకు తీసుకు పోవడంలో శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రతిఘటన రాజకీయాల్లో వెనక సమీకృతులై పార్టీని దృఢ సంకల్పంతో కృతనిచ్చేయంతో ముందుకు తీసుకెళ్లాలని, ఈ సందర్భంగా ప్రజలకి, పార్టీలో చేరిన కార్యకర్తలకు, శ్రేణులకి పిలుపునిచ్చారు. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ యతేంద్ర కుమార్ వర్గం మహబూబాబాద్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, తొర్రూరు డివిజన్ నాయకులు జాటోత్ బిక్షపతి, పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలకుంట్ల దుర్గక క్క, తొర్రూరు డివిజన్ నాయకులు ఆసోద్ యాకూబ్, నెల్లికుదురు మండల నాయకులు గజ్జి ఈరన్న, గుగులోత్ మైబు, గుగులోతు హనుమ, వల్లపు సాయిలు తొర్రూరు మండల నాయకులు, బొంతు దేవరాజు రామనాయకులు వీధితోపాటు అనేక కుటుంబాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చేరడం జరిగిందన్నారు. చేరిన వారికి త్వరలో వివిధ సంఘాలు పార్టీ బాధ్యతలు నిర్మాణపరంగా చర్చించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబు, ఏకేఎంఎస్ జిల్లా నాయకులు భాస్కర్, లింగా చారి,అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కన్వీనర్ భత్తుల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ల దొంగల ముఠా అరెస్ట్

**పాలేరు ఆర్సీ 23డిసెంబర్(తరంగాలు)**
కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాక్టర్లు దొంగతనాలు చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద రెండు ట్రాక్టర్ ఇంజిన్లు, 7 ట్రక్కులను స్వాధీనపరచుకున్నట్లు. కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్, ఎస్సై నాగరాజు, తెలిపారు. సోమవారం కూసుమంచి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కూసుమంచి శివారులో గల క్రషర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా సూర్యాపేట జిల్లా మునగాల మండలం కొక్కిరేణి గ్రామానికి చెందిన నూకా వీరబాబు, దాసరి నాగరాజు, దేవర శ్రీధర్ రెండు ట్రాక్టర్లు వేసుకొని వస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆపి పరిశీలించగా వారి వద్ద దొంగిలించిన రెండు ట్రక్కులను, రెండు ట్రాక్టర్ ఇంజన్లను పట్టుకున్నారు. పేకాటస్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి వారిని విచారించగా కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఐదు ట్రక్కులను దొంగతనం చేశారని తెలిపారు. వారు దొంగతనం చేసిన ట్రక్కులను కూసుమంచి మండలం చేగొమ్మకు చెందిన బొల్లం



సైదులు, నేలపట్ల గ్రామానికి చెందిన నూకల చిన్న సైదుకు అమ్ముతున్నట్లు తెలిపారు. ముగ్గురు కలిసి పథకం ప్రకారం ట్రాక్టర్ ట్రక్కులను దొంగతనాలు చేస్తున్నారని తెలిపారు. బొల్లం సైదులు, నూకల చిన్న సైదులు కూడా ట్రక్కులు తీసుకున్నట్లు నేరం ఒప్పుకున్నారు. వారు దొంగతనం చేసిన ఒక్కొక్క ట్రక్కును 60 వేలకు అమ్మారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్?కు పంపినట్టు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కూసుమంచి ఎస్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ శ్రీశైలం, గోపి, హోంగార్డ్ రాంబాబు, రమేష్ లను కూసుమంచి సీఐ సంజీవ్ అభినందించి రివార్డ్ ను అందించారు. ఈ సమావేశంలో తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్, నెలకొండపల్లి ఎస్సై జగదీష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463

# అన్ని బీసీ సంక్షేమ హాస్టల్లో మెనూను తు.చా తప్పకుండా అమలు చేయాలి





**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బి. బాలమాయ దేవి**





**నల్గొండ ఆర్సి,23డిసెంబర్,తరంగాలు:** ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని బీసీ సంక్షేమ హాస్టల్లో మెనూను తు.చా తప్పకుండా అమలు చేయాలని,వసతి గృహాలు శుభ్రంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బి. బాలమాయ దేవి అన్నారు.సోమవారం ఆమె నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా నల్గొండ పట్టణంలోని బాలికల కళాశాల వసతి గృహాన్ని ,బాలుర కళాశాల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదులను, డైనింగ్ ను, స్టోర్ రూమ్ లను ,స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.ముందుగా ప్రభుత్వ బిసి బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు.వంటగదిని విద్యార్థులకు భోజనం వండే బియ్యాన్ని తనిఖీ చేశారు. వంటగదిలోకి ఈగలు, పురుగులంటివి రాకుండా మెస్ ఏర్పాటు చేయాలని అన్నారు.కుకింగ్ ఏరియా, వాషింగ్ ఏరియా ను చూశారు. విద్యార్తినిలతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉందని...? బాగా వండుతున్నారా... ?అని అడిగారు.సోమవారం వారికి ఇచ్చిన అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ ఇవ్వాలని , మరుగుదొడ్లు అన్ని శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెస్ కమిటీల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని బాగా కష్టపడి చదవాలన్నారు.అనంతరం ఆమె బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు.ఆక్కడ వంటగదిని తనిఖీ చేయడమే కాకుండా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు.డిగ్రీలో ఎలాంటి కోర్సులు చేస్తున్నారని? మధ్యాహ్నం భోజనం ఏం తిన్నారని?ఉదయం అల్పాహారం ఏమిచ్చారని? అడిగి తెలుసుకున్నారు వంట పదార్థాలు, వంట సామాగ్రి వృధా చేయకూడదని, అవసరమైనంత మేర మాత్రమే వినియోగించాలని ఈ సందర్భంగా చెప్పారు .ఆదివారం అందరికీ సరిపోయిన విధంగా అల్పాహారం పెడుతున్నారా ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ చెకప్ గురించి అడిగారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నజీమ్ అలీ, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాసులు, బిసి సంక్షేమ హాస్టల్ ఆర్ సి ఓ, వసతి గృహాల అధికారులు ఉన్నారు.


# ప్రతి ఒక్కరికి వినియోగదారుల చట్టంపై అవగాహన అవసరం

**-చట్టానికి వియోగదారులకు వారధి వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్...**
**-ప్రజలను చైతన్యం చేసి ఎవరు మోసపోకుండా చేయడమే మా లక్ష్యం...**
**-వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి**



**వరంగల్ ప్రతినిధి, 23డిసెంబర్,తరంగాలు:** ప్రతి ఒక్కరికి వినియోగదారుల చట్టంపై అవగాహన అవసరమని వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆద్వర్యంలో నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా అనితా రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల చట్టం-2019, రక్షణ,బాద్యతల పై అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు విరివిగా నిర్వహించాలని అన్నారు. వినియోగదారుల హక్కుల చట్టం పై పల్లెల నుండి పట్నవాసులవరకు పిల్లల నుండి పెద్దల వరకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.చిన్నతనం నుండే వినియోగదారులు మెలుకువలు నేర్చుకోవాలని అన్నారు. ప్రజలను చైతన్యం చేసి ఎవరు మోసపోకుండా చేయడమే తమ లక్ష్యం అని అన్నారు.వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ అవగాహన కార్యక్రమాలల్లో ముందుంటుందని బయట తినే పదార్థాలలో జరిగే మోసాలు ఎలా ఉంటాయి. వస్తువులు కొంటే ఏ విధంగా మోస పోతున్నారు అనేది ఉదాహరణ లతో సహ చక్కగా వివరిస్తున్నామని,అలాగే ప్రతి వస్తువు కొన్నప్పుడు బిల్లు, గారంటి కార్డు, వారంటీలను తీసుకోవాలని అన్నారు. అప్పుడు మనకు ఏదైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు కేసు వేయడానికి ఇవి ఉపయోగపడతాయని తెలిపారు.ముఖ్యంగా పిల్లలకు, గ్రామీన వాసులకు వినియోగదారుల చట్టం పై అవగాహన కల్పించి ప్రజలు మోసపోకుండా చేస్తానని, ఎవరైనా మోసపోతే వారిచే వినియోగదారుల కోర్టును వినియోగించుకుని ఎలా బయటపడాలో దగ్గర ఉండి కోర్టులో వేయించి న్యాయం చేస్తామని అన్నారు.చట్టానికి వియోగదారులకు వారధి వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ అని డాక్టర్ అనితా తెలిపారు. మోసాలను అరికట్టడం అంటే నేరాలను తగ్గించి, స్వచ్ఛత, నాణ్యత పెంపొందించడమే నని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు ఎమ్మార్పీ ( ఎమ్మార్పీ) కంటే ఎక్కువ ధరకు వస్తువులు విక్రయిస్తున్నారా? నాసిరకం ఉత్పత్తులు అంటగట్టి సేవాలోపానికి పాల్పడ్డారా? అయితే ఇక నుంచి మీ ఇంటి నుంచే వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు. కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఇందు కోసం 'వాట్సప్ చాట్‌బాట్' సేవలను తీసుకొచ్చింది. వాట్సప్ నంబర్ 88000 01915 లో మొదట హాయ్ అని టైప్ చేయాలి. అక్కడి సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేస్తే జాతీయ వినియోగదారుల కమిషన్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు నమోదవు తుంది. అనంతరం కేసు పరిష్కారం కోసం ఈ వివరాలు ఆయా జిల్లా వినియోగదారుల కమిషన్‌కు పంపుతారు. కేసు పరిష్కారం అయ్యే వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారు. దీంతో పాటు 1800114000 లేదా 1915 నంబర్‌కు కాల్ చేసి సైతం (ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు) ఫిర్యాదు చేయొచ్చునని, ఇంకా సమాచారం లేదా డౌట్స్ ఉంటే తన సెల్ నెంబర్ 9177362072 కు ఫోన్ చేయవచ్చునని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు.

# ఘనంగా ముద్దసాని సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు.



**చెన్నారావుపేట,డిసెంబర్ 23,తరంగాలు:** చెన్నారావుపేటమండల సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు చెన్నారావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మన్నెం వీరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జల్లిలోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు గూగులోతు అమృనాయక్, మల్లాడి వీరారెడ్డి, చెలుకల పెల్లి రాజు, పోగుల అశోక్, జాటోత్ అనిల్ నాయక్, మాదారపు శ్రీను, కూస సుదర్శన్, గూడెపు అమరేందర్, పుట్ట సురేష్, మాలోత్ జగ్గు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యూత్ కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ ..**



**పాలేరు ఆర్సీ.23డిసెంబర్ (తరంగాలు)** నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ యూత్ కాంగ్రెస్ బృందం. సోమవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చావా శివరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్ని అమలుపరుస్తూ. ప్రత్యేకించి ఖమ్మం జిల్లాకు ప్రత్యేకంగా పాలేరు నియోజకవర్గం నికి ఎక్కువ నిధులు మంజూరు చేస్తూ. అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో ముందంజలో ఉన్నారని. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. అనంతరం పిండిప్రోలు గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామంలోనీ పలు సమస్యల గురించి. చావా శివరామకృష్ణ కి వివరించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావూరి యాకోబ్, దొడ్డ గురవయ్య, షేక్ జానీ, షేక్ సలీం, జైల రషీద్, నజీర్, జాన్ పాషా, తదితరులు పాల్గొన్నారు....

## పెండింగ్ స్కాలర్షిప్ కొరకు కళాశాలలో సంప్రదించండి



**కేసముద్రం, డిసెంబర్ 23, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల ఆదర్శ పాఠశాలలు 2021 నుండి 2024 విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు పోస్టుమేట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు చేసి పెండింగ్ ఉన్నందువలన విద్యార్థులు ఈనెల 27న కళాశాలకు రావలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.అలాగే కళాశాలకు వచ్చి బయోమెట్రిక్ చేయవలసి ఉంటుందని,అలాగే పూర్తి వివరాల కొరకు వివరాల కొరకు 9177881487 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**మంత్రి కొండ సురేఖ**





**వరంగల్ ప్రతినిధి ,23 డిసెంబర్, తరంగాలు :** అభివృద్ధి పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ,దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోజిడబ్ల్యూఎంసి, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా చేపట్టిన, కొనసాగుతున్న, చేపట్టబోయే పనులు, ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీల అభివృద్ధి పనుల పురోగతిని వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డి ఎఫ్ ఓలు అనూజ్ అగర్వాల్ లావణ్య, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర,కుడా పిఓ అజిత్ రెడ్డి,ఈ ఈలు శ్రీనివాస్, భీమ్రావు,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మామునూరు ఏసీపీ తిరుపతి**

**-ఏనుగుల్లులో పోలీసుల కార్డెన్ అండ్ సర్చ్**





**పర్వతగిరి,23డిసెంబర్,తరంగాలు:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మామునూరు ఏసీపీ తిరుపతి సూచించారు.సోమవారం పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో పోలీసులు కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ పర్యవేక్షణలో మామునూరు ఏసిపి తిరుపతి ఆధ్వర్యంలో మామునూరు సబ్ డివిజన్ పోలీసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ సైబర్ క్రైమ్,గంజాయి,ఇతర నేరాల గురించి అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా అర్హత పత్రాలు లేని 20 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.అదేవిదంగా అక్రమంగా మద్యం,పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్,ఎస్సై ప్రవీణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ డిమాండ్**





**సంగారెడ్డి,23డిసెంబర్,తరంగాలు:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ డిమాండ్ చేశారు.సోమవారం సంగారెడ్డి ధర్నా చౌక్ లో నిరసన దీక్షలు చేపడుతున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేసిన 19000 మంది ఉద్యోగులు సంగారెడ్డి కలెక్టర్ పక్కన ధర్నా చౌక్ లో గత 17 రోజులగా సమ్మె చేయడం జరుగుతుందని, 20 సంవత్సరాలుగా పనిచేసినప్పటికీ కనీస వేతనం అనేది ప్రభుత్వాలు చెల్లించలేదన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ లో అతి తక్కువ వేతనంతో పని చేస్తూ జీవనాన్ని కొనసాగించడం జరుగుతుందని చెప్పారు.సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వమని ఆదేశాలు ఇచ్చినప్పటికీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత సంవత్సరం నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ దీక్ష శిబిరానికి వచ్చి తమ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో మీ సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామిని తుంగలో తొక్కారని,వెంటనే ఇచ్చిన మాటను నిలబెట్టుకొని సమగ్ర శిక్షలో పని చేసే ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేసే వరకు సమగ్రశిక్ష ఉద్యోగులందరూ కూడా సమ్మెను విరమించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సీఆర్పీలు,ఎంఐఎస్,ఐఆర్పిలు,మెసెంజర్లు, పిటిఐలు,కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ద

# దేవులపల్లి రమేశ్ కు విమల సాహితీ సన్మానం



**సిద్దిపేట, నంగునూర్,డిసెంబర్ 23,(తరంగాలు:** హైదరాబాదులో సిటీ కల్చరల్ చిక్కడపల్లి లో విమల సాహితీ సమితి, అధ్యక్షులు ప్రముఖ కవి డా.జెల్ది విద్యాధర్ రచించిన "కోహినూర్"పుస్తక ఆవిష్కరణలో నంగునూర్ మండలనికి చెందిన కవి దేవులపల్లి రమేశ్,కవి సమ్మేళనం లో "గ్రంధాలయం"అనే కవిత గానం చేసినందుకు సాహిత్య రంగంలో సేవలు అందించినందుకు గాను,ముఖ్యఅతిధి పద్మ శ్రీ కులకలూరి ఇనక్, డా, బిక్కికృష్ణ,డా,రాధా కుసుమ, మంజుల సూర్య,చేతుల మీదుగా దేవులపల్లి రమేశ్, ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. కవి రమేశ్ మాట్లాడుతూ.తెలుగు సాహిత్య చరిత్ర, తెలుగు భాష గొప్ప తనం మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత్రి, శైలజ మిత్ర, రోహిణి వంజరి, నాళేశ్వర శంకరం, శిఖా మణి, వివిధ జిల్లా నుండి కవులు,కళాకారులు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**-మంచి వాతావరణం లో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని**

**-కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్**

**-ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే గొప్ప పండుగ క్రిస్టమస్**

**-కాంగ్రెస్ నాయకులు గంధసిరి శ్రావణ్**



**కేసముద్రం, డిసెంబర్ 23, (తరంగాలు)** అర్పణపల్లి గ్రామంలో జరిగిన సెమీస్ క్రిస్మస్ వేడుకలకు కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన క్రిస్మస్ కేక్ ను కట్ చేసి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఈ పండుగ అందరికీ సంతోషాన్ని మిగిల్చాలని అన్నారు.అలాగే కాంగ్రెస్ యువజన జిల్లా నాయకులు గంధసిరి శ్రావణ్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ అని,ఈ పండుగ త్యాగానికి,కరుణకు నిదర్శనమని అన్నారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో పండగ జరుపుకోవాలని అభిలాషించారు.బత్తుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న,పాస్టర్ జాన్ మైబు,వేల్పుగొండ ప్రవీణ్,వేల్పుగొండ సురేష్, గుండాల ప్రశాంత్,రాపోలు రమేష్,సూర నరేష్, ఆలకుంట్ల చిన్నరాయుడు,శివరాత్రి సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు మోడం రాజు,బిర్రు సురేష్ ,వేల్పుగొండ కరుణాకర్,వేల్పుగొండ అశోక్,మరియు హెడ్ కానిస్టేబుల్ సమ్మిలాల్ ,కానిస్టేబుల్ రాజు, శ్రీనివాస్,రామకృష్ణ,డ్రైవర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడు లో వారాంతపు సంత ఏర్పాటు చేయాలి.

**-తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ కి వినతిపత్రం అందజేసిన**

**-ఖమ్మం జిల్లా నాయకుడు తిమ్మిడి హనుమంతరావు**




**పాలేరు ఆర్సీ.23డిసెంబర్ (తరంగాలు):** బచ్చోడు గ్రామంలో ప్రతి బుధవారం వారంతపు సంత (అంగడి )నిర్వహించాలని తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ కి ఖమ్మం జిల్లా నాయకుడు తిమ్మిడి హనుమంతరావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.సొమవారం తిరుమలాయపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో బచ్చోడు గ్రామం చుట్టూ పది గ్రామాలకు సెంటర్ గా ఉన్నందున గ్రామ అభివృద్ధి కోసం వారంతపు సంత అంగడి నిర్వహించాలని, మండల రెవెన్యూ అధికారి పివి రామకృష్ణ,మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి సిలార్ సాహెబ్ , బచ్చోడు గ్రామపంచాయతీ కార్యదర్శి నిఖిల్ , వినతిపత్రం ఇవ్వడం జరిగింది.మండల అధికారులు వెంటనే స్పందించి బచ్చోడు గ్రామంలో ప్రతి బుధవారం సంత నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.సంతకు వచ్చే వ్యాపారులు కు అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.నూతన సంవత్సరం 2025 జనవరి 1 తారీఖున బుధవారం నాడు బచ్చోడు గ్రామంలో సంతను ప్రారంభిస్తామని అన్నారు.ఈ సంతలో కూరగాయలు, పశువులు, మేకలు, గొర్రెలు, చేపలు, బట్టల దుకాణాలు ఇతర వ్యాపారాలు జరుగుతాయని ప్రజలందరూ బచ్చోడు గ్రామంలో జరిగే సంతకు ప్రజలు విరివిగా రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు. సిపిఎం నాయకులు తాటికొండ అనంత చారి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జక్కుల యాదగిరి, సిపిఎంఎల్ మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, రజిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు దృష్టి సారించాలి





**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ఆర్సి,23డిసెంబర్, తరంగాలు:** పెండింగ్ లో ఉన్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ఎక్కువ దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు.జిల్లాలో మాత, శిశు మరణాలు సంభవించకుండా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు నెలవారి క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని, నవజాత శిశు కేసులను ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిలోఫర్ కి పంపించే సమయంలో ఆలస్యం కాకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇటీవల జిల్లాకు అదనాతన 108 అంబులెన్స్ లు మంజూరు చేసిందని వాటిని ఉపయోగించుకోవాలని చెప్పారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో కవల పిల్లల ప్రసవాలు నిర్వహించవద్దని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రులు, లేదా ఏరియా ఆసుపత్రులకు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డి సి హెచ్ ఎస్ మాతృ నాయక్ లకు సూచించారు.ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై ఆమె సమీక్షించారు. కాగా సోమవారం (83) మంది పిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించారు.ఈ సోమవారం సైతం వ్యక్తిగత అంశాలు,పెన్షన్లు భూమికి సంబంధించిన అంశాల పై ఎక్కువ ఫిర్యాదులు ఉన్నాయి.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరవీందర్,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# అసెంబ్లీని అబద్దాల వేదికగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన మాజీ మంత్రి హరీశ్‌రావు**




**హనుమకొండ,23డిసెంబర్,తరంగాలు:** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీని కూడా అబద్దాల వేదికగా మార్చింది అని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హనుమకొండలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని హరీశ్‌రావు సందర్శించారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అంటడు,స్ప్రింక్లర్లు ఇవ్వలేదంటడు, రుణమాఫీ చేయలేదంటడు.మేం రైతులకు ఇవన్నీ ఇవ్వకపోతే రాజీనామా చేస్తా.. మీరు సిద్ధమా భట్టి విక్రమార్క అని ప్రశ్నిస్తే సమాధానం లేదు.బీఆర్ఎస్ రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసిందని అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారు.అసెంబ్లీలో నేను లెక్కలతో సహా అప్పుజెప్పిన.బీఆర్ఎస్ చేసింది కేవలం రూ. 4 లక్షల 17 వేల కోట్లే అని, మీరు రూ. 7 లక్షల కోట్ల అప్పు అని అబద్ధాలు చెప్తే లీగల్‌గా చర్యలు తీసుకుంటమని చెప్పానని హరీశ్‌రావు పేర్కొన్నారు.సర్వశిక్ష అభియాన్ 1523 ఉద్యోగాలు మేమే ఇచ్చినం,మీ సమస్యల పరిష్కారానికి అండగా ఉంటం,చాయ్ తాగినంత సేపట్లో మీ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి ఇప్పటికీ చేయలేదు ఈ ముఖ్యమంత్రి.అందుకే మీరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టి, ప్రజల ముందు వారి నిజస్వరూపాన్ని బయట పెట్టాలె.కేసీఆర్ చేసిన పనులన్నీ మీకు అర్థమవుతున్నయి.అందుకే నిజం నిలకడ మీద తెలుస్తది అన్నరు.ఇవాళ ప్రశ్నిస్తే కేసులు,అడిగితే కేసులు,ప్రజా ప్రభుత్వంలో 7వ గ్యారంటీ పరిస్థితి ఇవాళ రాష్ట్రంలో ఉన్నదా? పాలసీ మ్యాటర్ అడిగితే హౌస్ అరెస్టు,కేసులు పెడుతున్నరు అని హరీశ్‌రావు మండిపడ్డారు.సినీ హీరో అల్లు అర్జున్‌ను అరెస్టు చేసినవు సరే,కొండారెడ్డిపల్లె మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమైన నీ సోదరుడు తిరుపతి రెడ్డిని



కూడా అరెస్టు చేయించు.ఎందుకు అరెస్టు చేయించడం లేదు,చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టమైందా? 54 మంది హాస్టల్ విద్యార్థులు మరణిస్తే.. ఇది ప్రజా పాలనా? లగచర్ల రైతులకు బేడీలు వేస్తే.. ఇది ప్రజా పాలనా? సీఎం రేవంత్ రెడ్డీ, నువ్వు మనిషివైతే,మాట మీద నిలబడితే, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించు అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## మార్కెట్ యార్డ్ సజావుగా నిర్వహణకు పటిష్ట చర్యలు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్ ప్రతినిధి , 23 డిసెంబర్,తరంగాలు :** మార్కెట్ యార్డ్ సజావుగా నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.త్వరలో మిర్చి సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మార్కెటింగ్, వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల అధికారులు, వ్యాపారులు శ్రామికులు, కమిషన్ ఏజెంట్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిర్చి రైతులు గిట్టుబాటు ధర పొందుటకు గాను తాలు లేకుండా నాణ్యతతో కూడిన మిర్చి పంటను మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ శాఖ ఏఈఓ లు,హార్టికల్చర్ అధికారుల ద్వారా నాణ్యమైన మిర్చి విక్రయించుటం,అధిక ధర పొందడంపై ముఖ్యంగా దుగ్గొండి,చెన్నారావుపేట్, నల్లబెల్లి మండలాల్లో ఎక్కువ మిర్చి పంట అందిస్తున్నందున రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా చాంబర్స్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మార్కెట్ యార్డ్ లో పి ఓ ఎస్ మిషన్లు, పారిశుద్ధ్యం,రోడ్లు డ్రైనేజీలు సీసీ కెమెరాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలో కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా హార్టికల్చర్ అధికారి సంగీతలక్ష్మి, డిడి పద్మావతి, నీయమ్మ సురేఖ డిఎంఓ సురేఖ, కార్యదర్శి నిర్మల, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్, కమిషన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగారెడ్డి, అంజిరెడ్డి రాజేందర్ ట్రేడర్లు హమాలీలు, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో పోస్టులకు అర్హులు ఎవరు...?

**-ఎమ్మెల్యేలు, మంత్రుల రికమెండేషన్ మీదనే అభ్యర్థుల ఎంపిక జరిగిందా...?**

**-రికమండేషన్ తో అర్హులైన విద్యార్థులకు మొండి చేయి...**



**నర్సంపేట డిసెంబర్ 23 తరంగాలు:** నర్సంపేట మెడికల్ కళాశాల లో పారామెడికల్ పోస్టులకు అర్హులు ఎవరనే సందేహం నెలకొంది.... పోస్టుల విషయంలో స్థానిక ఎమ్మెల్యేలు మంత్రుల రికమండేషన్ మీద అభ్యర్థుల ఎంపిక జరిగినట్లు చర్చనీయాంశంగా మారింది... వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా నర్సంపేటలో నూతన మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ లో 64 ల్యాబ్ టెక్నీషియన్, ఆపరేషన్ అసిస్టెంట్, ఈసీజీ టెక్నీషియన్ మరియు 23 విభాగాల్లో నోటిఫికేషన్ జారీ చేశారు. 64 పోస్టులకు గాను 4,000 మంది అభ్యర్థులు అప్లై చేశారు. మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు దక్కాల్సిన పోస్టులు రాజకీయ అండదండలతో నింపుతున్నారని సమాచారం.... స్థానిక కలెక్టర్ అర్హులైన పేద విద్యార్థులకు దక్కాల్సిన ఉద్యోగాలు దక్కకుండా ఉంటున్న చూస్తూ ఊరుకోవడం మంచిది కాదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర బీసీ మెంబర్ బొల్లంపల్లి సారయ్య , వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కె నాగరాజు, వరంగల్ ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్, స్టేషన్ ఘన్ పూర్ అధ్యక్షులు జలగం ప్రవీణ్, వర్ధన్నపేట కార్యదర్శి శ్రీధర్ లు కలెక్టర్ కు సోమవారం మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరిట్ ఆధారంగా అభ్యర్థుల సెలక్షన్ చేసిన వాళ్ల పూర్తి వివరాలు ఆన్లైన్లో పొందుపరిచాలని డిమాండ్ చేశారు.

## గంజాయి,మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి






**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్,23డిసెంబర్,తరంగాలు:** జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టి,యువత,విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు.విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ కు సూచనలు చేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా విద్యార్థిని, విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి (ఇంచార్జ్)మాధవ రావును ఆదేశించారు.జిల్లాలో మారుమూల ప్రాంతాల రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిని పెంచకుండా ఏవైనా చర్యలు తీసుకునేందుకు తరచూ తనిఖీలు నిర్వహించి ఏదైనా అనుమానాస్పదమైన రైతులు ఉన్నట్లయితే కౌన్సిలింగ్ ఇప్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధకు సూచించారు. అనంతరం గంజాయి, కల్తీ కల్లును నిర్మూలిద్దాం, మన సమాజాన్ని కాపాడుకుందామనే పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్, నర్సంపేట ఆర్డిఓలు సత్యాపాల్ రెడ్డి,ఉమారాణి, డిసిపి ఈస్ట్ జోన్ రవీందర్,వర్దన్నపేట,మామునూర్ ఏసీపీలు తిరుపతి సైదులు,కిరణ్ కుమార్,అంబటి నర్సయ్య,జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బుద్ధ, భావన టౌన్షిప్ అక్రమాలపై చర్యలు తీసుకోండి.

**-వాటిపై సమగ్రమైన విచారణ జరిపించండి.**

**-ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి.**

**హైదరాబాద్ డిసెంబర్ 23, తరంగాలు:** బుద్ధ, భావన టౌన్షిప్ లలో జరిగిన అక్రమాలను వెలికి తీయాలని, స్మశానాలను, రోడ్లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించారని, వాటిపైన సమగ్రమైన విచారణ జరిపించాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. సోమవారం గ్రీవెన్స్ సెల్ లోని సభ భవన్ నందు జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్ వారికి వినతి పత్రం తో పాటు అక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన 400 పేజీల పుస్తకాన్ని వారికి అందించారు.ఈ ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ,బుద్ధ టౌన్షిప్ నందు స్మశానాలను సైతం ఆక్రమించుకున్నారని, ఆ ప్రాంత ప్రజలలో తీవ్ర వ్యతిరేకత రావడం వలన, రెండు ఎకరాల ప్రభుత్వ స్థలమైన చెరువును స్మశానంగా మార్చారని, దీనికి ఎవరి అనుమతులు తీసుకోలేదని, ఇప్పటికీ లే ఔట్ నందు రాస్తాగా చూపించబడే స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్, మరో పెద్ద భవనమును నిర్మించారని, దానిని ప్రభుత్వానికే అద్దెకు ఇచ్చిన ఘనత వారిదని, ఆయన వివరించారు. భావన టౌన్షిప్ లో కూడా ఇదే తంతు కొనసాగిందని, ప్రభుత్వ ఆర్ అండ్ బి రోడ్డు స్థలాన్ని సైతం వారి సొంత స్థలంగా మార్చుకొని, దానికి లేనిపోని హంగులు చేసి, దానిని ఎరగా చూపి సెంటు 13, 15 లక్షల రూపాయలకు అమ్ముకున్నారని, ఆనాటి ప్రభుత్వ పెద్దల అధికారుల అండతో మొత్తం ఈ వ్యవహారంలో పెద్ద అవినీతి జరిగిందని, ఎక్స్ మిలిటరీ వారి పేరుతో తప్పుడు పత్రాలను సృష్టించి వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టారని ఆయన తెలిపారు.రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ బుద్ధ, భావన టౌన్షిప్ అక్రమాలపై గత రెండు సంవత్సరాల నుంచి విరోచితమైన పోరాటం నిర్వహిస్తుందని, అధికారులు దీనిపై అడుగులు ముందుకు వేయడం లేదని, బుద్ధ, భావన టౌన్షిప్ లలో జరిగిన అక్రమాలను వెలికి తీసేంతవరకు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పోరాటాన్ని కొనసాగిస్తుందని, రానున్న కాలంలో మరో మారు ముఖ్యమంత్రి, లోకేష్ వారిని కలిసి ఇక్కడ జరిగిన అక్రమాలను వారికి వివరిస్తామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బూల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, చాపల సుబ్బరాయుడు, డి జి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి రాజు, రైతు నాయకులు ప్రతాపరెడ్డి, ఆర్ టి యు నాయకులు మస్తాన్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం









-మంత్రి కొండా సురేఖ

## -క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై మేయర్ గుండు సుధారాణి,కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి కేక్ కట్ చేసి, పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసిన మంత్రి

**వరంగల్ ప్రతినిధి,23 డిసెంబర్, తరంగాలు:** ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర అటవీ పర్యావరణ,దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఓసీటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా,పాస్టర్లలతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేసి, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేసి అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఏసు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని యావత్తు మానవాళికి మార్గదర్శకత్వం చేసేవి అని తెలిపారు.ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు.అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ప్రపంచానికి బోధించిన శాంతి దూత యేసు అని అన్నారు. ఈ సందర్భంగా లేబర్ కాలనీ సిబిస్సి చర్చి అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల నిధుల జీవో ప్రతిని మంత్రి పాస్టర్లకు అందజేశారు. క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు.దేశంలో సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.గతంలో ఎన్నడు లేని విధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు ఆధురనీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. క్రైస్తవుల సంక్షేమం కోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని చెప్పారు. క్రైస్తవ సోదరులు వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి మెడికల్, గ్రూప్ ఇన్సూరెన్స్ కొరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు. ఈ సందర్భంగా పాస్టర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండ సురేఖతోపాటు మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొని ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**-నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ**



అన్ని మతాల సారాంశం మానవసేవయే మాధవసేవయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలను అధికారిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జి డబ్ల్యు ఎం సి వ్యాప్తంగా ఉన్న 220 చర్చలను విద్యుద్దీకరించడంతోపాటు శానిటేషన్, జంక్షన్లో వద్ద స్టార్ల ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు.

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ**





వినయం,కరుణను ఆచరాత్మకంగా చూపించిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించుటకు అధికారులు, క్రైస్తవ సంఘాలు పాస్టర్లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మన చిన్నతనంలోనే జీవితంలో నైతిక విలువలు పాటించితే శాంతా క్లాస్ బహుమతులు ఇస్తారని చెప్పేవారని గుర్తు చేశారు. దేశ సంతోష సూచిక వినయం కరుణ ద్వారానే నిర్ధారించడం జరుగుతుందన్నారు. సోదరాభావం వినయ కరుణతో సంతోషంగా మనమందరం జీవించవచ్చున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన విందులో క్రైస్తవులకు మంత్రి స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, పల్లం పద్మ, భోగి సువర్ణ, బైరబోయిన ఉమ,సురేష్ జోషి, చింతాకుల అనిల్ కుమార్,పోశాల పద్మ,కావేటి కవిత, మరుపల్ల రవి, బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, పురా?న్, జిల్లా మైనార్టీ, బీసీ సంక్షేమ అధికారులు పుష్పలత, రమేష్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు,వివిధ క్రీస్తవ సంఘాల పాస్టర్లు జగ్జీవన్ బాబ్జి, పి ఆర్ సల్మాన్, దీన్ దయాల్, ప్రేమ అరుణ్, ఫాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన ఇల్లంద విద్యార్థులు



**వర్దన్నపేట,23డిసెంబర్,తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలలో ఇల్లంద విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.ఈ నెల 17 నుండి 21వరకు జరిగిన జిల్లాస్థాయి క్రీడా పోటీలలో భాగంగా వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన విద్యార్థులు ఖో ఖో,వాలీబాల్, కబడ్డీ,చెస్,కరాటే, ఫుట్ బాల్,వుఝు పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మునుకుంట్ల సాత్విక్ ఫుట్ బాల్,వుఝు లో రాష్ట్ర స్థాయికి,భూక్యా పరమేశ్వర్ కరాటేలో బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి యోగా పోటీలలో కడమంచి రాధిక బంగారు పతకం సాధించింది.ఇల్లందలో జరిగిన మండల స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం విజయ,వ్యాయామ ఉపాధ్యాయిని డి భవాని, ఉపాధ్యాయ బృందం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థులను అభినందించారు. అదేవిదంగా ఆదివారం గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత శాస్త్ర దినోత్సవంను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ప్రభుత్వ పాఠశాలకు 20 డబుల్ డెస్క్ బెంచీలు అందజేత

### -ఉదారతను చాటుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు గోపు ఆరోగ్యమ్మ దంపతులు



**ఐనవోలు,23డిసెంబర్,తరంగాలు:** ప్రభుత్వ పాఠశాలకు 20 డబుల్ డెస్క్ బెంచీలు అందజేసి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు గోపు ఆరోగ్యమ్మ దంపతులు ఉదారతను చాటుకున్నారు.సోమవారం మండలంలోని గర్మిళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎస్జీటీ గా పనిచేస్తున్న గోపు ఆరోగ్యమ్మ దంపతులు గర్మిళ్లపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు సుమారు ఒక లక్ష రూపాయల విలువ గల 20 డబుల్ డెస్క్ బెంచీలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలకు బెంచీలను అందజేసిన ఆరోగ్యమ్మ దంపతులను మండల విద్యాశాఖ అధికారి పులి ఆనందం,ఉపాధ్యాయ బృందం సన్మానించి,అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల విద్యాశాఖాధికారి పులి ఆనందం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ మహబూబీ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పింగిళి రజిత, ఉపాధ్యాయులు ముడుంబ శేషగిరి,గోపు ఆరోగ్యమ్మ,పదిర నర్సింహారెడ్డి,జి అశోక్ కుమార్, ఎండీ రఫీ,జి కుటుంబ రావు,బి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్



**వర్దన్నపేట,23డిసెంబర్,తరంగాలు:** పాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సోమవారం మండలంలోని నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం,వర్ధన్నపేట1 ఉప కేంద్రాలను డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ సింగ్ మాట్లాడుతూ జాతీయ కార్యక్రమాలను 100 శాతం సక్సెస్ చేయాలని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే కార్యక్రమాలు విజయవంతం అవుతాయని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.డాక్టర్లు,స్టాఫ్ అందరూ సమయపాలన పాటించాలని,ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని సమాజ ఆరోగ్య నిర్మాణానికి పాటుపడాలని తెలిపారు.చలికాలంలో వేడి ఆహారం తీసుకోవాలని,బయటికి వెళ్లేటప్పుడు స్వెటర్ కానీ ఉలన్ దుస్తువులు ధరించి వెళ్లాలని,చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సౌమ్య,సురేష్,కమల్, మౌనిక,హెల్త్ సూపర్వైజర్లు,హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





**వరంగల్ ప్రతినిధి,23డిసెంబర్,తరంగాలు:** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డియార్వో విజయలక్ష్మి, వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి,ఉమరాణి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డిలు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 163 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యల పై వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, వ్యవసాయ, మార్కెటింగ్,బ్యాంక్ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయి వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ మెంట్ చేస్తూ పరిష్కరించేందుకు వీలున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్ సూపర్డెంట్ శ్రీకాంత్, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసివో నీరజ, డీపీఓ కల్పన, రాజు, జిల్లా ఉపాధి శాఖ అధికారి ఉమా రాణి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రేమ,కరుణ,సామరస్య విలువలను కలిగి ఉండాలి





### -పాస్టర్లకు దుస్తులు పంపిణి చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్,23డిసెంబర్,తరంగాలు:** ప్రతి ఒక్కరూ ప్రేమ,కరుణ,సామరస్య విలువలను కలిగి ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ మామునూర్ (తిమ్మాపూర్) లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దైవ జనులకు దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాస్టర్లకు (దైవ జనులు ) దుస్తులు పంపిణి చేసారు.అనంతరం ఎమ్మెల్యే, ఎంపీ కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికి ముందస్తుగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ తన నియోజకవర్గ దైవజనులకు దైవ సేవకులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సమృద్ధిగా అందరికీ అందే విధంగా కృషి చేస్తానని అలాగే మీ చిన్న చిన్న సమ్యలను పరిష్కరిస్తానన్నారు.సర్వ మానవ సమానత్వం శాంతి,సహనం,ప్రేమ,కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఏ రకమైన మత విద్వేషాలు,కొట్లాటలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని,మతాలను సమానంగా గౌరవించినప్పుడే ఇది సాధ్యమవుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం,అన్ని పండుగలకు సమాన గుర్తింపు లభించాలన్నదే తమ అభిమతమన్నారు.దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించే క్రిస్మస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఆ క్రీస్తు దేవేనలు ఎల్లపుడు మనతో ఉండాలని మీ ఇంట ఆనందాలు నిండాలని కోరుకొంటూ మరొకసారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని అన్నారు. అలాగే దైవజనులు పాస్టర్ల మీద ఎవరైనా దాడులు చేస్తే వారి పై కఠిన చర్యలు తీసుకోనే విధంగా కృషి చేస్తూ వారికి అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,ఏఐసిసి ఎస్సీ సెల్ నాయకులు పులి అనిల్, కార్పొరేటర్లు ఈదురు అరుణ విక్టర్,జన్ను శిబారాణి అనిల్, మిషన్ ఇండియా డైరెక్టర్ ప్రేమ్ జిత్,వర్ధన్నపేట నియోజకవర్గ పాస్టర్ చైర్మన్ బిషప్ జన్ను ఎర్మియా,నియోజకవర్గ అధ్యక్షుడు రేవ.అశోక్ పాల్, మండల పాస్టర్ల అధ్యక్షులు, నియోజకవర్గ పరిధిలోని దైవజనులు,నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, మండల ,గ్రామ,డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### -ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర విజయ్ కుమార్



**-వర్దన్నపేట,23డిసెంబర్,తరంగాలు:** ఈ నెల 27 28 29 తేదీలలో జరిగే సాంస్కృతిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర విజయ్ కుమార్ అలియాస్ కృష్ణ కోరారు. సోమవారం వర్ధన్నపేట మండలంలోని ఇలంద గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ప్రజానాట్యమండలి కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాంస్కృతిక రంగంలో తనదైన శైలిలో ప్రజానాట్యమండలి ఒక్క మలుపు తీసుకువచ్చిందని,కళ ప్రజల కోసం అనే ఆశయాన్ని వివిధ కళారూపాలకు నిత్య జీవిత సమస్యలను ఇతివృత్తాలుగా చేసి ప్రజలను చైతన్యపరిచిందన్నారు.ఆ క్రమంలోనే మాభూమి , ముందడుగు,పరివర్తన మొదలగు నాటకాలు జీవకళలైన జానపదాలను నూతన ఇతివృత్తాలతో జన రంజకంగా చేసి ప్రదర్శనలు ఇచ్చిందని గుర్తు చేశారు.దాని ఫలితమే నేటికీ వెలుగులో ఉన్న బుర్రకథ,ఒగ్గు కథ,పల్లె సుద్దులు మొదలగు కళారూపాలు వెలికితీసింది ప్రజానాట్యమండలి అన్నారు.అన్నదాతలైన రైతులు సంపద సృష్టికర్తలైన కార్మికులు మహిళలు యువకులు, విద్యార్థుల సమస్యలపై వేలాది పాటలు వివిధ కళారూపాల ద్వారా రాష్ట్రంలోని పేద వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇండ్ల స్థలాలు గుర్తింపు కార్డుల కోసం అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఫలితాలు సాధించిందని,సాహిత్యం, కళలు జాతి సాంస్కృతికి ప్రతిబింబాలు ఆధునిక నాటక రంగం కేవలం పరిషత్తుల ద్వారానే బ్రతుకుతున్నది పౌరాణిక పద్య నాటకాలు జానపదాల క్రమం ఔత్సాహిక రంగం అంతరించిపోతున్నాయి వీటన్నింటిని పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన మనందరి పైన ఉన్నదని తెలిపారు.అందుకోసం యువతలోని కళలను వెలికి తీసి వారికి నైపుణ్యత గల కళారూపాలను తర్ఫీద్ ఇచ్చి అభ్యుదయ కరమైన భావాలు గల కళాకారులను తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఇల్లంద గ్రామంలో పాటలు,కోలాటం,డప్పు తెలంగాణ పల్లె కళలు నృత్య రూపకము నిర్వహించేందుకు యువ కళాకారులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.శ్రమతోను వ్యయామతోను కూడినది కావున కళాకారులు కళాభిమానులు ఆర్థికంగా,ఆహార్తికంగా సహకరించి జయప్రదం చేయాలని మనవి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు బత్తుల సుప్రియ, జిల్లా సహాయ కార్యదర్శి కడమంచి చిన్న యాదగిరి, జిల్లా కార్యవర్గసభ్యులు భోళ్ల వసంత,కుంట శాంతి, కడమంచి రవి,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి






## -ఎం.పి.డి.వో. శ్రీవాణి

**చెన్నారావుపేట,డిసెంబర్ 23, తరంగాలు:** ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని ఎం.పి.డి.వో. శ్రీవాణి అన్నారు.వరంగల్ జిల్లా,జల్లి గ్రామంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం సోమవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీవాణి విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత పైన మరియు బ్యాంక్ లావాదేవీల పైన తప్పకుండ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాన్ని జల్లి గ్రామ ప్రజలకు కల్పించిన శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను మా మండలంలో మరిన్ని గ్రామాలలో నిర్వహించి ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆమే అన్నారు.అనంతరం యు. బి. ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం చెన్నారావుపేట ఎస్. బి. ఐ. బ్రాంచ్ మేనేజర్ మోహన్ కాంత్ మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వీరన్న, సి. సి. మంజూల మరియు సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు వి. ఓ.లు సుజాత, అనిత, లక్ష్మి, సి. ఎ. లు పూజశ్రీ, నాగ జ్యోతి, తిరుపతి సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు





## -వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ,23డిసెంబర్, తరంగాలు:** సరళీకృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించి, ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణలతో దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడు తెలంగాణ ముద్దుబిడ్డ,మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య,వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం హనుమకొండ బస్టాండ్



సమీపంలోని ఉన్న మాజీ ప్రధాని బహుభాషావేత్త, రచయిత పీవీ నరసింహారావు విగ్రహానికి ఎమ్మెల్యే ,ఎంపీ, జిల్లా అధ్యక్షురాలుతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ**

ఒక న్యాయవాది, భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 దాకా పనిచేశాడాన్నారు.ఈయన బహుభాషావేత్త, రచయిత కూడా. ఈ పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒకే ఒక్క తెలుగువాడు.భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి పి.వి నరసింహారావు అని అన్నారు.అదే సమయంలో దేశ లౌకిక విధానమునకు సంబంధించిన బాబ్రీ మసీదు కూల్చివేత కూడా ఆయన ప్రధానమంత్రిగా ఉన్నపుడు జరిగిందన్నారు.1957 లో శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పి.వి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడన్నారు.కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం ఆయన కార్య దక్షతకి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కె. పి హెచ్. బి 9వ ఫేస్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కూకట్ పల్లి తరంగాలు:** కె. పి. హెచ్. బి 9వ ఫేస్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జెఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ నిర్వహించారు, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెబ్రోన్ చర్చ్ రెహాబోత్ ప్రార్థన మందిరం కూకట్పల్లి దైవ సేవకులు బ్రదర్ హగ్గయి, విజయవాడ దైవ సేవకుడు బ్రదర్ బెనర్జీ కుమార్ హాజరైయి క్రిస్మస్ సందేశం ఇచ్చారు. క్రిస్మస్ స్పెషల్ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జెఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ సంబరాలు చేస్తామని, ప్రపంచవ్యాప్తంగా జరిగే ఏకైక పండుగ క్రిస్మస్ అని, క్రిస్మస్ పండుగ కులాలకి, మతాలకి అతీతంగా జరుపుకుంటామని తెలియజేసారు, ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేతలు హేమంత్ రీచార్డ్, అఖిల, సందీప్, ప్రవీణ్ చారీ , క్రిస్టియన్ యూత్ లీడర్స్ గుడపాటి చాణక్య, ఐజాక్ డోనల్డ్ జెస్సి, సునీల్ రాజు, ఐజయ్య, సన్నీ, హైదర్ నగర్ రమేష్, నిస్సి బోయజ్, ఎబినేజర్, ఇమ్మనియేల్, టైటాస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంస్కరణలతో దేశానికి ఊతమిచ్చిన మహా నేత పీవీ నరసింహారావు

## వంగర సభలో వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**భీమాదేవరపల్లి,23డిసెంబర్,తరంగాలు:** ఆర్థిక సంస్కరణలతో దేశానికి ఊతమిచ్చి, భరతదేశాన్ని ప్రగతి పథం వైపు నడిపిన మహా నేత పీవీ నరసింహారావు అని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలం పీవీ స్వగ్రామం అయిన వంగరలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని మాట్లాడారు.సరళీకృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టక్కించి,ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణలతో దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడు తెలంగాణ ముద్దుబిడ్డ, భారత రత్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని అన్నారు.ఈ సంస్కరణసభలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,పీవీ కుమార్తె ఎమ్మెల్సీ సురభి వాణిదేవి,కుమారుడు పీవీ ప్రభాకర్ రావు లతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పీవీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. పీవీ నర్సింహారావుకు భారత ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా పీవీ కి భారత రత్న రావాలని వంగర గ్రామం నుంచి దేశ రాజధాని డిల్లీకి సైకిల్ యాత్ర చేసిన గ్రామస్థునికి పీవీ కుటుంబ సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యే నాగరాజు పారితోషికం అందించారు.అనంతరం పీవీ నరసింహారావు నివాసాన్ని సందర్శించి వారికి వచ్చిన అవార్డులు, వారు చేసిన సేవలను తెలియజేసే ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,వంగర గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# తాగేందుకు స్వచ్ఛమైన నీళ్లు కరువు,క్వార్టర్ మద్యం మాకెందుకు

-జోగిపేట ఎక్సైజ్ సీఐ కార్యాలయం ఎదుట మహిళల ధర్నా

-పల్లెల్లో బెల్ట్ షాపులు తొలగించాలంటూ ఆందోళన

-ఎక్సైజ్ సిఐకి వినతి పత్రం అందజేసిన మహిళలు



**ఆందోల్,23డిసెంబర్,తరంగాలు:** తమ గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు దొరకదు కానీ క్వార్టర్ మద్యం మాత్రం విచ్చలవిడిగా దొరుకుతుంది అంటూ జోగిపేట సర్కిల్ ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట మహిళలు ఆందోళన చేస్తూ ధర్నాకు దిగారు. సోమవారం దళిత సంఘాల నేతృత్వంలో మహిళలు బెల్టు షాపులు తొలగించాలని స్థానిక సీఐ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. పచ్చని పల్లె సీమల్లో అడుగడుగునా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని,అడ్డు అదుపు లేకుండా మద్యం ఏరులై పారుతోందని,ఈ మద్యం వల్ల అనేక కుటుంబాలు నాశనం అవుతున్నాయని వెంటనే బెల్టు షాపులను తొలగించాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అందోల్ మల్లేశం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బెల్ట్ షాపులను తొలగించాలంటూ అనేకమార్లు ఆందోళన చేసి వినతిపత్రాలు సమర్పించినా కూడా ఎక్సైజ్ శాఖ స్పందించడం లేదని ఆరోపించారు.బెల్ట్ షాపులపై జిల్లా అధికారులకు సైతం ఫిర్యాదులు చేశామన్నారు. మద్యం సిండికేట్ వ్యాపారుల కనుసన్నలలో ఎక్సైజ్ శాఖ పనిచేస్తుందని ఆరోపించారు.బెల్ట్ షాపులు తొలగించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బహుజన ప్రసాద్,పెండ గోపాల్, జంగం మహేష్,చెట్టయ్య, యాదయ్య,సటికే రాజు,దాసరి దుర్గయ్య, ప్రశాంత్, దివ్య,శ్రీలత, నిర్మల,దుర్గమ్మ,రత్నకళ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి
# అధికారులు చర్యలు తీసుకోవాలి





**-అదనపు కలెక్టర్లు**
**డా.పి.శ్రీజ,పి.శ్రీనివాస రెడ్డి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బి. రవి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 77 నందు ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి తన తల్లి పేరు మీద ఉందని,ఆ భూమిపై తాను ఆధారపడి జీవిస్తున్నామని, 10 సంవత్సరాల క్రితం ఎన్టీపీసీ స్వాధీనం చేసుకుని జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగం ఇప్పించలేదని, దరఖాస్తు పరిశీలించి నాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓకు రాస్తూ పరిశీలించి నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రఘునాథ పాలెం మండలం భూడిదంపాడు గ్రామానికి చెందిన కే. శిల్ప ప్రజా పాలన కార్యక్రమం నందు దరఖాస్తు నెంబర్ 202438/499 ద్వారా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేశానని, గ్రామంలో జరిగే సర్వేలో తన పేరు రాలేదని, ఆన్లైన్లో పేరు వచ్చే విధంగా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.సింగరేణి మండలం గంగారాం తండ గ్రామానికి చెందిన భూక్యా ఉషారాణి తాను బిఎడ్ చదివానని, సదరం సర్టిఫికెట్ లో వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని, వాటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తుడుం బేబి తాము ఎస్సి కులానికి చెందిన వారమని, కూలి పని చేస్తూ జీవిస్తున్నామని, వ్యవసాయం నిమిత్తం సెంటు భూమి లేదని మా యందు దయతలిచి వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం తరపున భూమి సహాయం చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా అదనపు కలెక్టర్ లు ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, తదితరులు తెలిపారు.

## విద్య నేర్పిన గురువును,విద్యాలయాన్ని జీవితాంతం గుర్తుంచుకోవాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సమాజంలో ఉన్నత స్థానానికి ఎదిగేలా చేసిన, విద్య నేర్పిన గురువును, విద్యనభ్యసించిన విద్యాలయాన్ని జీవితాంతం గుర్తుంచుకోవాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామా పరిధిలోని జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగిన గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలలో కొత్వాల అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఏంటో మంది విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దిన ఘనత పాల్వంచ కళాశాలకే దక్కిందన్నారు. విద్య నేర్పిన గురువును దైవంలా చూడాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పసుపులేటి శంకర్, ఎమ్మార్వో వివేక్, డి ఐ ఈ ఓ హెచ్ వెంకటేశ్వరరావు, జిల్లా ప్రణాళికాధికారి సంజీవరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి. యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు, పలువురు రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి లో ట్రస్మా ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనం





**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23 (తరంగాలు)** ట్రస్మా ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్ లోని కొంపల్లి ఏ ఎం ఆర్ గార్డెన్ లో తేదీ ఆదివారం ట్రస్మా ఆత్మీయుల సమ్మేళనం నిర్వహించారు.ఈ సమ్మేళనంలో 1600లకు పైగా ప్రాథమిక సభ్యులు 26జిల్లాల నుంచి హాజరయ్యారు. ఈ సమావేశంలో యాదగిరి శేఖర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సభకు అధ్యక్షుడిగా ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన శివరాత్రి యాదగిరి, స్టేట్ కన్వీనర్ గా ఉన్న ఐ వి రమణారావు,స్పోక్స్ పర్సన్ గా ఉన్న జై సింహ గౌడ్, ఫౌండర్ ప్రెసిడెంట్ గా ఉన్న వీరన్న రాష్ట్ర జిల్లాల నాయకులు పాల్గొన్నారు.ట్రస్మా సంఘంలో గత అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఏర్పడ్డ సంక్షోభం నుంచి ట్రస్మాను గట్టెక్కించేందుకు తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఈ జనరల్ మీటింగ్ నే జనరల్ బాడీ మీటింగ్ గా ఆమోదం తెలుపుటకై ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి సభ్యులంతా ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు.

**-సభ తీర్మానాలు:**

1.అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి , ప్రధాన కార్యదర్శిగా ఐవి రమణ రావు, కోశాధికారిగా జై సింహ గౌడ్ లను ప్రతిపాదిస్తూ సభ ముందించిన తీర్మానానికి ఏకగ్రీవ మద్దతు లభించింది.

2.జనవరి 8 2025న ప్రమాణ స్వీకారం నిర్వహించాలని సభ నిర్ణయించింది.

3.గత అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు రాజీనామా చేసిన తరువాత నియమించిన ఎలక్షన్ కమిషన్ కానీ, ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఎలక్షన్ షెడ్యూల్ కానీ చల్ల నేరవని వాటిని రద్దు చేసినట్లుగా భావించాలని, ట్రస్మా ట్రేడ్ మార్కును, లోగోను తక్షణమే రిజిస్టర్ కు చర్యలు తీసుకోవాలని సభ తీర్మానించింది.

4.సభ్యులు రాబోయే కరీంనగర్,మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న యాదగిరి శేఖర్ రావు అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతును సభ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నుండి విష్ణువర్ధన్ రావు,ఖమ్మం అధ్యక్షులు కాంతారావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు,నిజాంబాద్ అధ్యక్షులు నిత్యానందం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బీరప్ప,సిరిసిల్ల అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, వనపర్తి అధ్యక్షులు జావిద్, నారాయణపేట అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, గద్వాల అధ్యక్షులు బాబు నాయుడు, మహబూబ్ నగర్ ప్రధాన కార్యదర్శి ఆయుబ్, నాగర్ కర్నూల్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వరంగల్ అధ్యక్షులు డాక్టర్ వీరాస్వామి, ఆసిఫాబాద్ అధ్యక్షులు కిషన్ రావు, జగిత్యాల అధ్యక్షులు మహాదేవ్, పెద్దపల్లి జనరల్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి, సంగారెడ్డి అధ్యక్షులు లింగ గౌడ్, సిద్దిపేట మాజీ అధ్యక్షులు సుభాష్, ఆదిలాబాద్ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.ప్రత్యేకించి బడ్జెట్ పాఠశాలల కరస్పాండెంట్ల సమస్యలపై ఉద్యమించాలని వారికి నాయకత్వం అందుబాటులో ఉండాలని సభ లో తీర్మానించారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**జఫర్గడ్ డిసెంబర్ 23 (తరంగాలు ):** మండలంలోని కునూరుగ్రామ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు అదేవిదంగా రామానుజం పుట్టినరోజు సందర్భంగా గణిత దినోత్సవం వేడుకలను పాఠశాలలో నిర్వహించినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కునూరు గ్రామస్తులు ముచ్చా భాస్కర్ రెడ్డి 10,000 రూపాయల విలువ చేయు గణిత రిఫరెన్స్ పుస్తకాలను పాఠశాల గ్రంథాలయమునకు అందించినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు గణితంలో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు.

# క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలి

**-ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**
**సత్య శారద**




**వరంగల్,23డిసెంబర్,తరంగాలు:** క్రిస్మస్ వేడుకలను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ముందుగా మేరీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ సర్వమత సమ్మేళనం, సర్వతోముఖాభివృద్ధి అన్నట్లు వరంగల్ జిల్లా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఫాస్టర్ తో ప్రత్యేక ప్రార్థన,ఏసు నామమున స్తోత్రములు చెల్లించుచు ప్రార్థనలు చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి చేతుల మీదుగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని జిల్లా అధికారులు,క్రైస్తవ మత పెద్దలు పాస్టర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ క్రిస్మస్ అనేది క్రీస్తు పుట్టిన రోజును జరుపుకునే అతిపెద్ద పండుగ అని ఈ పండుగకు క్రిస్టియన్లు ఘనంగా వారి పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ క్రైతవులు అతి ముఖ్యమైన పండుగ క్రిస్టమస్ అని ప్రతి ఒక్క క్రిస్టియన్స్ ఘనంగా నిర్వహించుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయలక్ష్మి, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ జడ్పీ సీఈఓ రాంరెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం గెజిటెడ్ అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ,చెన్నారావుపేట తాసిల్దార్ ఫని కుమార్,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం స్టేట్ వైస్ ప్రసిడెంట్ జగన్మోహన్ రావు,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రమేష్,సంబంధిత జిల్లా అధికారులు,క్రైస్తవ మత పెద్దలు,తదితరులు

## కేంద్ర హెూంశాఖ మంత్రి
## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి



**హుజూర్ నగర్,23డిసెంబర్ తరంగాలు:** కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ ప్రెస్ మీట్ ద్వారా తీవ్రంగా ఖండించిది.సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు మాట్లాడుతూ అంబేద్కర్‌ను కించపరిచేలా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మతోన్మాద మంత్రికి బుద్ధి ప్రసాదించాలని వారు ఎద్దేవా చేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు,జిల్లా ఎం జె ఎఫ్ అధికార ప్రతి నిధి దేవపంగు బాబు మాదిగ, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ,నెలమరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మర్రిచెట్టు కింద మనోళ్లు

ప్రమోద్‌దేవా, రణధీర్, కీర్తన, స్వర్గం ముస్కాన్, రాజేందర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం 'మర్రిచెట్టు కింద మనోళ్లు'. నరేష్‌వర్మ ముద్దం దర్శకుడు. శ్రీ నారసింహా చిత్రాలయ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఆదివారం హైదరాబాద్‌లో మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు బాబూమోహన్ క్లాప్ కొట్టగా, నటుడు నాగమహేష్ కెమెరా స్విచాన్ చేశారు. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ, రాజీవ్ కనకాల, ఫిల్మ్‌ఛాంబర్ అధ్యక్షులు దామోదరప్రసాద్, నిర్మాత సి.కల్యాణ్, రష్మి ఠాగూర్ అతిథులుగా పాల్గొని చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. 'మర్రిచెట్టు కింద మనోళ్లు' అనే టైటిల్ వల్ల ప్రారంభానికి ముందే సినిమా జనాల్లోకి వెళ్లిపోయిందని దర్శకుడు చెప్పారు. చిత్రంలో నటించడం పట్ల పాత్రధారులంతా ఆనందం వెలిబుచ్చారు. ఇంకా సహ నిర్మాతలు ఆకుల రిషేంద్ర నరసయ్య, బీసు చందర్‌గౌడ్ కూడా మాట్లాడారు.

# అది నిజంగా నా విజయమే

యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అఛీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్ట్స్ తాకిడి ఎక్కువ.వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంతమంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రేజ్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రీ.





# సన్నీ లియోన్‌కి పెన్షన్.. ఖంగుతిన్న కలెక్టర్

ఆర్థికంగా వెనుకబడిన వివాహిత మహిళల కోసం పెన్షన్ అందించేందుకు మహతారి వందన్ యోజన స్కీమ్ ప్రవేశపెట్టింది ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం. ఈ పథకం ద్వారా ప్రతి నెలా రూ.1000 అందిస్తోంది. మహిళలకు మాత్రమే అందించే ఈ పథకం కింద ఊహించని వ్యక్తి లబ్ధి పొందుతున్నట్లు కనుగొన్నారు ఛత్తీస్‌గఢ్ అధికారులు. పెన్షన్ లబ్ధిదారుల జాబితాలో నటి సన్నీలియోన్ పేరు చూసి ఆశ్చర్యపోయారు. ఇటీవల అధికారులు మహిళల ఖాతాలను పరిశీలిస్తుండగా బాలీవుడ్ నటి సన్నీలియోన్ పేరుతోనూ ఖాతా ఉన్నట్లు బయటపడింది.ప్రభుత్వం మహిళలకు మాత్రమే అందించే పథకం ద్వారా తానూ లబ్ధి పొందాలనుకున్న ఓ వ్యక్తి తనపేరును నటి సన్నీలియోన్‌గా, భర్త పేరును అమెరికన్ నటుడు జానీ సిన్స్‌గా పేర్కొంటూ పథకానికి దరఖాస్తు చేసుకున్నాడు. 10 నెలలుగా మహతారి వందన్ యోజన స్కీమ్ కింద ప్రయోజనం పొందుతున్నాడు. అధికారుల అవగాహనరాహిత్యం వల్ల జరిగిన ఈ ఘటనపై విచారణ జరపాలని ఆదేశించారు బస్తర్ కలెక్టర్ హరీస్ ఎస్. మహిళా,శిశు అభివృద్ధి శాఖ చేపట్టిన దర్యాప్తులో అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయి. బస్తర్‌కు చెందిన వీరేంద్ర జోషి అనే వ్యక్తి సన్నీలియోన్ పేరిట పెన్షన్ అందుకుంటున్నట్లు తేలింది. అంగన్‌వాడీ వర్కర్ వేదమతి జోషికి చెందిన పత్రాలు వాడుకుని మహతరీ వందన్ స్కీమ్‌లో నమోదు చేసుకున్నాడు. ఈ ఏడాది మార్చి నుంచి ప్రతి నెలా ఫేక్ అకౌంట్‌లో ఉన్న నిధులను తన ఖాతాలోకి మార్చుకుంటున్నాడని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వాన్ని మోసగించినందుకు వీరేంద్ర జోషిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# ఫీలింగ్స్ సాంగ్
## చేయడానికి చాలా భయపడ్డా..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన లేటేస్ట్ మూవీ పుష్ప2. సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాతో మరో హిట్ అందుకుంది రష్మిక మందన్నా. ఈ సినిమాలో శ్రీవల్లి 2.0గా మెప్పించింది. ముఖ్యంగా తన యాక్టింగ్ తో ఆకట్టుకున్నారు. ఈ చిత్రంలో రష్మిక యాక్టింగ్ వేరెలెవల్. ఇక ఈ సినిమాలో పీలింగ్స్ పాటలో తన స్టెప్పులతో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. ఈ పాట రిలీజ్ అయ్యాక.. ఒక్కొక్కరు ఒక్కోలా స్పందించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రష్మిక మాట్లాడుతూ.. సినిమా విడుదలకు కొద్ది రోజుల ముందే పాట షూట్ చేశామని అన్నారు. మొత్తం ఐదు రోజుల్లో పూర్తి చేశామని చెప్పారు. అల్లు అర్జున్ గారితో డ్యాన్స్ చేస్తున్నందుకు మురిసిపోయానని పేర్కొన్నారు. కానీ మొదట్లో కాస్త భయంగా, అసౌకర్యంగా అనిపించిందని వెల్లడించింది.అల్లు






Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com